## రెవిన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



2 లో

keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

శుక్రవారం 21, ఏప్రిల్, 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## మత సామరస్య పరిరక్షణలో.. తెలంగాణ

# దేశానికే ఆదర్శం

### దావత్-ఏ-ఇఫ్తార్ లో పాల్గొన్న మంత్రులు మహమూద్ అలీ, పువ్వాడ



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఖమ్మం నియోజకవర్గ కేంద్రం సీక్వెల్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన దావత్–ఏ–ఇఫ్తార్ విందు లో హెూం మంత్రి మహమూద్ అలీ, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు పాల్గొన్నారు. గంగా జమునా తెహజీబ్ కు తెలంగాణ ప్రతీక అని, లౌకిక వాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి మహమూద్ అలీ అన్నారు. విభిన్న మతాలు, భాషలు, రాష్ట్రాల ప్రజలు కలిసి జీవించే తెలంగాణలో గంగా జమునా తెహజీబ్ సంస్కృతి శతాబ్దాలుగా విలసిల్లుతోందని, సీఎం కేసీఆర్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ దేశంలోనే అత్యంత అద్భుతంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన అన్నారు, తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో ఉన్న సంక్షేమ పథకాలు భారతదేశంలో ఎక్కడా లేవన్నారు. గురుకుల పాఠశాలలు, రైతులకు 24 గంటల ఉచిత కరెంటుతోపాటు సాగు, తాగునీరు ఇస్తూ పెట్టుబడి సాయంగా రైతుబంధు రైతుబీమా వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతులను ఆదుకుంటున్న గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ గారు అని అన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కేసీఆర్ గారిని మళ్ళీ ముఖ్యమంత్రి గా చేసుకునే బాధ్యత మన పై ఉందని, ఖమ్మం లో పువ్వాడ అజయ్ కుమార్ గారిని వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ ఆచరించారు. అనంతరం విందు భోజనాలు వడ్డించి, వారితో పాటు కలిసి భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, ఎంపి వద్దిరాజు రవిచంద్ర, జిల్లా కలెక్టర్ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్, కార్పొరేటర్లు వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు, నాయకులు ఉన్నారు.

**గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక..**

**వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా కేసీఆర్, ఖమ్మంలో పువ్వాడ అజయ్ ను మళ్ళీ గెలిపించుకోవాలి**





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నూతన విద్యావిధానంతో మహిళలకు విద్య దూరం అవుతుందని ఢిల్లీ జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీ ప్రెసిడెంట్ ఐషీ ఘోష్ ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం మొత్తం మార్కెట్ అయిందన్నారు. ఈ మార్కెట్ వ్యవస్థలో భాగంగా కోచింగ్ సెంటర్స్ పుట్టుకొచ్చాయని, విపరీతమైన కోచింగ్ సెంటర్స్ రావడం వల్ల ఎడ్యుకేషన్ బాగా కమర్షియల్ అయిందన్నారు. దేశంలో ప్రభుత్వ విద్య అందరికీ అందకుండా పోతుందన్నారు. కొండపల్లి దుర్గాదేవి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడు కోడలు పావన్ , వినత నేతృత్వంలో ఐద్వా ఆధ్వర్యంలో ఖమ్మంలోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన 'నూతన విద్యావిధానం - విద్యార్థినులపై ప్రభావం' సెమినార్ లో ఆమె మాట్లాడారు.



3 లో

## నూతన విద్యావిధానంతో మహిళకు విద్య దూరం

**ఢిల్లీ జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీ ప్రెసిడెంట్ ఐషీ ఘోష్**



4 లో

## బీజేపీ క్యాన్సర్ కన్నా ప్రమాదం

**ప్రశ్నించే వారు జైళ్లలో... దోపిడీదారులు బిజెపిలో..**

**కాంగ్రెస్ వైఫల్యం వల్లనే బిజెపి ఎదుగుదల దేశ రక్షణ బాధ్యత కమ్యూనిస్టులదే**

**ప్రజాపోరు యాత్రలో మంత్రి అజయ్, కూనంనేని, పోతినేని**





# పోడు రైతులకు హక్కు పత్రాలు వెంటనే పంపిణీ చేయాలి

**పోడురైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తేయాలి**

**గిరి వికాస్ పథకం కింద పోడు రైతులకు బోర్లు విద్యుత్ సౌకర్యం కల్పించాలి**

**రుణమాఫీ పథకం కింద లక్ష రూపాయలు వెంటనే మాఫీ చేయాలి**

**ఏజెన్సీ ప్రాంతం పట్ల కేంద్ర బిజెపి ప్రభుత్వం పక్షపాత వైఖరి విడనాడాలి**

**ఏన్కూర్ సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో భూక్యా వీరభద్రం డిమాండ్**



ఏన్కూర్, కెరటం న్యూస్

పోడు రైతులకు హక్కు పత్రాలు పంపిణీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం సకాలంలో అందించలేదని వెంటనే హక్కు పత్రాలు పంపిణీ చేయాలని గతంలో పోడు రైతులపై పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వైరా నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం మండల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరి వికాస్ పథకం కింద పోడు రైతులందరికీ బోర్లు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. రైతులకు రుణమాఫీ పథకం కింద లక్ష రూపాయలు అమలు చేస్తానని ఇప్పుడు ఇప్పటివరకు అమ్ములు కాలేదని రుణమాఫీ పథకం కింద వెంటనే లక్ష రూపాయలు మాఫీని ప్రకటించాలని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని గుర్తు చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి పట్ల ఎలాంటి కృషి చేయలేదని విమర్శించారు. అటవీ హక్కుల చట్టాన్ని విరుద్ధంగా గిరిజన హక్కులను కాలరాస్తూ అటవీ రక్షణ నియమాల పేరుతో పార్లమెంట్లో కొత్త చట్టాన్ని ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తుందని వెంటనే కేంద్ర ప్రభుత్వం తన ఆలోచనలను విరమించుకోవాలని లేని పక్షంలో తీవ్రమైన ఆందోళన నకు ఎదురుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఏన్కూర్ మండల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు మండల నాయకులు ఏర్పుల రాములు స్వర్ణ కృష్ణారావు కృష్ణయ్య నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొందూ దొందే

**రాష్ట్రంలో ఉద్యోగ అమ్మకాలు**

**లీకేజీలతో తప్పుదోవ పట్టిస్తున్నారు**

**నిరుద్యోగులపై ప్రభుత్వానికి కనికరం లేదు**

**తెలంగాణ ఆకాంక్ష పై నీళ్ళు చల్లిన రాష్ట్ర ప్రభుత్వం**

**కేంద్రం ఇస్తానన్న రెండు కోట్ల ఉద్యోగాలేవి**

**కాంగ్రెస్ తోనే నిరుద్యోగులకు న్యాయం**

**24న నిరుద్యోగుల నిరసన దీక్ష**

**పాల్గొనున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి**

**మీడియా సమావేశంలో మాజీ మంత్రి సంబాని**



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దొందూ దొందే అని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి వర్యులు సంబాని చంద్ర శేఖర్ రావు ఆరోపించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలకు బదులు ఉద్యోగ అమ్మకాలు జరుగుతున్నాయని విమర్శించారు. దీన్ని లీకేజీల పేరుతో ప్రజలను మభ్య పెడుతున్నారని అన్నారు. నీళ్లు నిధులు నియామకాలు అనేవి తెలంగాణ ప్రజల ప్రధాన మైన ఆకాంక్ష అని వాటిపై రాష్ట్ర ప్రభుత్వం నీళ్ళు చల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో మోడీ అధికారంలోకి రాగానే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇప్పుడు ప్రభుత్వ రంగ సంస్థలను తన బినామీల అమ్మే పనిలో నిమగ్నమయ్యారని ఆరోపించారు. ఈ ఏనిమిది ఏండ్ల కాలంలో ప్రజా సంక్షేమానికి ఇద్దరూ చేసింది ఏమీ లేదని అభిప్రాయపడ్డారు. దేశ ఐక్యతకు రాహుల్ గాంధీ ఎంతో కష్ట పడుతుంటే ఆయనకు పెరుగుతున్న ఆదరణ బీజేపి కి మింగుడు పడటం లేదని ఎద్దేవ చేశారు. ప్రజా ఆస్తులను దోస్తులకు ముట్ట జెప్పుతున్నవా మోడీ అని ప్రశ్నించి నందుకు రాహుల్ పార్లమెంట్ కు అనార్హుడుగా మిగిలి పోయాడని అన్నారు. అయినా కాంగ్రెస్ ప్రశ్నించడం మానదని అన్నారు. దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగులకు న్యాయం కోసం ఈ నెల 24న ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరుద్యోగ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమనికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాల్గొనున్నట్టు ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజా గొంతుక అని అన్నారు.ప్రజా సమస్యలపై రెండు ప్రభుత్వాలపై గట్టి పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రైతు సమస్యలు, నిరుద్యోగ సమస్యలపై కాంగ్రెస్ ఎప్పుడూ ముందు ఉండి పోరాడుతుందని అన్నారు. అందులో భాగంగానే 24 న ఖమ్మం పట్టణంలో నిరుద్యోగుల కోసం నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ అభిమానులు , కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పీసీసీ సభ్యులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఇచ్చిన హత్ సే హత్ యాత్ర స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల హత్ సే హత్ యాత్ర లు కాంగ్రెస్ నిర్వహిస్తోందని అన్నారు. ఈ యాత్రలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడం జరుగుతుంది అని అన్నారు. టీ పీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ పదో తరగతి పరీక్ష నుండి టీఎస్పీఎస్సీ పరీక్షల వరకూ అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని మాయమాటలు చెప్పిన కేసీఆర్ ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగాలను అమ్మే స్థాయికి చేరుకున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ని నిరసిస్తూ నిర్వహించనున్న నిరుధ్యోగ నిరసన దీక్ష ను విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, నిరుద్యోగుల అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, బైరు మనోహర్ రెడ్డి, మాలోత్ రాందాస్ నాయక్, నగర కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,జిల్లా ఐఎన్ టీ యూ సీ అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, జిల్లా జడ్పీటీసీ సంఘ అధ్యక్షులు బెల్లం శ్రీనివాసరావు, జిల్లా మైనారిటి అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ గంగాధర్ తిలక్, పల్లెబోయిన చంద్రం, మిక్కిలినేని నరేందర్, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి కుమార్, తాల్లూరి హనుమంత రావు, కొట్టెముక్కల నాగేశ్వరావు, కొండ్రు కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలి

**సిపిఐ ఎంఎల్ ప్రజాపందా పార్టీ ఆధ్వర్యంలో ప్రదర్శన తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా**

కెరటం న్యూస్ ఏప్రిల్ 20 దుమ్ముగూడెం

అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరి చేయాలని సొంత స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్ ప్రజా పందా ఆధ్వర్యంలో గురువారం లక్ష్మీనగరం తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు దీనికి ముందు ములకపాడు సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయం సిబ్బందికి అందజేశారు అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్ ఎల్ ప్రజాపంద భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కార్యదర్శి కిచ్చేల రంగారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వం లో బి ఆర్ ఎస్. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు రాష్ట్రంలో లక్షల మంది ఇల్లు లేని నిరుపేదలు ఉన్నారని మండలంలో అరకురాగే కొన్ని గ్రామాలలో మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇచ్చారని డబ్బులు బెడ్ రూమ్ ఇళ్ల కోసం వేలాదిమంది అర్హులైన పేదలు ఎదురు చూసే పరిస్థితి నెలకొంది అని అన్నారు గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు కలిగి ఉన్న కొత్తగా ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేక సతమతమవుతున్నారని మార్కెట్లో స్టీలు సిమెంటు ఇటుక తదితర గృహ నిర్మాణానికి అవసరమయ్యే ముడి సరుకు రేట్లు విపరీతంగా పెరిగిన దృశ్య సొంత ఇల్లు స్థలం కలిగిన ప్రతి పేదవానికి ఇంటి నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు ప్రభుత్వమే కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయన్న మండల నాయకులు వీరభద్రం బాబురావు రామ శెట్టి నారాయణ శంకరు అర్జును సునీత జయ రాముడు కారం శీను పి ఓ డబ్ల్యు మండల కార్యదర్శి కుమారి తదితరులు పాల్గొన్నారు

# రెవిన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

ఖమ్మం, ఏప్రిల్ 20: కెరటం న్యూస్

రెవిన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని తహశీల్దార్లతో టీఎం-33, జిఎల్ఎం సక్సేషన్, జీవో 58, 59, బల్క్ సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెవిన్యూ సంబంధ దరఖాస్తులపై వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. టీఎం-33కు సంబంధించి 2022 సంవత్సరం వరకు వచ్చిన దరఖాస్తులలో పెండింగ్ వున్న వాటిని వచ్చే వారం లోగా పరిష్కరించాలన్నారు. జిఎల్ఎం సక్సేషన్ కు దరఖాస్తుల ఫైళ్లు వెంటనే సమర్పించాలన్నారు. జీవో 58 అమలులో భాగంగా ఇప్పటి వరకు 3,500 పట్టాల పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కటాఫ్ తేదీ పొడిగించబడినందున ఇంతవరకు దరఖాస్తు చేయని వారిని, దరఖాస్తు చేసి తిరస్కరణకు గురయి వారిని ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జీవో 59 అమలులో భాగంగా డిమాండ్ మేరకు లబ్ధిదారులు మొత్తం చెల్లించేలా చూడాలన్నారు. ఖమ్మం డివిజన్ లో రూ. 26 కోట్ల డిమాండ్ ఉండగా, రూ. 4 కోట్లు వసూలు అయినట్లు, అదేవిధంగా కల్లూరు డివిజన్ లో రూ. 40 కోట్ల డిమాండ్ ఉండగా, రూ. 5 కోట్లు ఇప్పటికి వసూలు అయినట్లు ఆయన అన్నారు. డిమాండ్ చెల్లించే విధంగా దరఖాస్తుదారుని చైత న్య పరచాలన్నారు. కళ్యాణలక్ష్మి, శాదిముబారక్ దరఖాస్తుల విచా రణ ఎప్పటికప్పుడు చేస్తూ, దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. ఇట్టి పథకాన్ని ప్రభుత్వం గ్రీన్ ఛానల్ క్రిందకు తెచ్చినందున బడ్జెట్ కొరకు వేచివుండాల్సిన అవసరం లేదని, కావున తహశీల్దార్లు తమకు వచ్చిన దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసు కొని మంజూరుకు సమర్పించాలన్నారు. సమస్యలు త్వరిత గతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, డిఆర్వో శిరీష, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు వెంకటేశ్వర్లు, రాంబాబు, సత్యనారాయణ, హౌజింగ్ డిఇ కృష్ణా రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం మండలం లో పర్యటించిన మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఎర్రుపాలెం, కెరటం న్యూస్**

రేమిడిచర్ల గ్రామంలో ఇటీవల మరిణించిన మొండెద్దుల శ్రీనివాస్ రావు గారి పెద్ద కుమారుడు వెంకట్రావు గారి రోజు (మెతుకు) కార్యక్రమం లో పాల్గొని వెంకట్రావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన పొంగులేటి.... అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి తనవంతుగా ఆర్థిక సహాయం అందజే. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ పెద్దలు అయిలూరి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు, స్థానిక సర్పంచ్ పురుషోత్తం రాజు, ఎంపీటీసీ వెంకయ్య అప్పమ్మ , అంకసాల శ్రీనివాస్ రావు, శీలం వెంకట్రామిరెడ్డి,లక్కిరెడ్డి నర్సిరెడ్డి,గుండ్లరత్నబాబు, కొప్పర్తి ఆదిరెడ్డి గారు,



కొల్లు శ్రీనివాస్ రావు,కొల్లు గాంధీ గారు, శీలం జనార్ధన్ రెడ్డి, వెన్నుపూస కృష్ణ రెడ్డి, రామకృష్ణ రెడ్డి,కొత్తపాలెం సర్పంచ్ నాగమణి గారు, కత్తి రవి, ప్రశాంత్, నాని, గంటా వెంకటేశ్వర రావు, యన్నం కోటేశ్వరరావు,యర్రగుంట రమేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ నియోజకవర్గ కన్వీనర్‌గా పాగర్తి నియామకం

**నేలకొండపల్లి, కెరటం న్యూస్**



బీసీ జేఏసీ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ గా పాగర్తి సుధాకర్ను నియమించారు గురువారం నేలకొండపల్లి మండల కేంద్రంలో %దీజ జీూజ% పాలేరు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం పాగర్తి సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన %దీజ జీూజ% ఖమ్మం జిల్లా అధ్యక్షులు పాల్వంచ రామారావు మాట్లాడుతూ చట్ట సభలో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని, బీసీలకు %దీజ% బందు ప్రకటించాలని, వచ్చే ఎన్నికల్లో పాలేరు నుండి ఏ రాజకీయ పార్టీ అయినా బీసీలకు సిటు కేటాయించాలని, జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో %దీజ% భవనం ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల



పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా %దీజ జీూజ% పాలేరు నియోజకవర్గ కన్వీనర్ గా నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామానికి చెందిన పాగర్తి సుధాకర్ ను నియమించడం జరిగింది. ఈ సమావేశంలో %దీజ% సంఘం నియోజకవర్గ నాయకులు అన్నారపు రాములు, మారిశెట్టి వెంకటేశ్వర్లు, సత్యనపల్లి రాము, తోగటి నాగచారి, రామవరపు నాగరాజు, పంతగి నర్సింహారావు, బండి బ్రహ్మం,గోపీ, క్రాంతి, శ్రీను,వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు

# ఐకెపి వివోఏల సమ్మెకు మద్దతు తెలిపిన బీఎస్పీ

**కెరటం న్యూస్ ఏప్రిల్ 20 దుమ్ముగూడెం**

ఐకెపి వివోఏ ల రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెకు బహుజన్ సమాజ్ పార్టీ దుమ్ముగూడెం మండల కమిటీ మద్దతు తెలిపింది ఈ మేరకు గత నాలుగు రోజులుగా మండల కేంద్రం లక్ష్మీనగరం ఎస్ బి ఐ సెంటర్లో కొనసాగుతున్న వివో ఏ ల సమ్మె శిబిరం వద్దకు బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు కంచర్ల సింహాద్రి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకుల బృందం వెళ్లి మద్దతు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి వివో ఏ లు ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య సమన్వయ పరుస్తూ,సమస్యల పరిస్కారాలకు - మార్గాలను చూపుతూ పలు విభాగాలలో డ్వాక్రా సంఘాలకు, స్త్రీ నిధి రుణాలకు,ఆన్ లైన్ మీటింగ్ లకు,



ప్రభుత్వపరమైన సర్వేలు చెయ్యటం ఇలా ఎన్నో విధాలుగా వారి సమయాన్ని మించి విధులు నిర్వహిస్తున్నప్పటికి వారి సేవలకు కేవలం నెలకు %జశీు% లకు ప్రభుత్వం రూ 3900,చెల్లించడం దారుణం అన్నారు.చాలీచాలని జీతాలతో వారి జీవితాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా వారి శ్రమను గుర్తించకపోవడం ఈ నియంత ప్రభుత్వ పాలనకు నిదర్శనమని ఆరోపించారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బాధలులేని పాలన వస్తుందని చెప్పి, అధికారంలో కూర్చున్న. కె సి ఆర్ ప్రభుత్వం పలు రంగాల ఉద్యోగుల జీవితాలతో ఆటలా డుకుంటు,ఎందరో జీవితాలను బలితీసుకుంటుదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే వివో ఏ ల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేసి సన్న విరమింపచేయాలని విజ్ఞప్తి చేశారు వివో ఏలు తమ న్యాయమైన డిమాండ్లు సాధన కోసం చేసే ప్రత్యక్ష పరోక్ష పోరాటంలో బీఎస్పీ పార్టీ అండగా ఉంటుందని తెలిపారుదఈ కార్యక్రమంలో బి ఎస్ పి మండల ఉపాధ్యక్షులు - సొంది వెంకట్రాజు సెక్టార్ అధ్యక్షులు భూపతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి మహమూద్ అలీ కి స్వాగతం పలికిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం,కెరటం న్యూస్**

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఖమ్మం నగరంలోని సీక్వెల్ లో ఇఫ్తార్ విందుకు హాజరయ్యేందుకు ఖమ్మం విచ్చేసి, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంపు కార్యాలయాల మరియు నివాసంలో రాష్ట్ర హెూం శాఖ మంత్రి మహమూద్ అలీ గారికి పుష్పగుచ్ఛం ఇచ్చి సాదర స్వాగతం పలికారు.

# దళితబంధు యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలి

**ఖమ్మం, ఏప్రిల్ 20: కెరటం న్యూస్**



దళితబంధు యూనిట్లను సద్వినియోగం చేసుకొని, సమర్ధవంతంగా నిర్వహించడం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి అన్నారు. గురువారం అదనపు కలెక్టర్, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తాతో కలిసి చింతకాని మండలం అనంతసాగర్ గ్రామంలో క్షేత్రస్థాయిలో లబ్ధిదారులు నిర్వహిస్తున్న కిరాణం, డ్కెరీ, తదితర యూనిట్లను సందర్శించి, యూనిట్ల నిర్వహణ తీరును పరిశీలించారు. లబ్ధిదారులతో యూనిట్ల అభివృద్ధి, లాభాల గురించి అడిగి తెలుసుకున్నారు. యూనిట్ మంజూరుకు ముందు కుటుంబ పరిస్థితి, ఆదాయం, యూనిట్ మంజూరుతో నిర్వహణ ఆదాయం గురించి వివరాలు తెలుసుకున్నారు. అనుభవం ఉన్న యూనిట్లను ఎంచుకోవడం వల్ల నిర్వహణ సులభతరమయి మంచి ఆదాయం వస్తుందన్నారు. యూనిట్లతో ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు నలుగురికి ఉపాధి కల్పించాలన్నారు. దళితలందరూ ఆర్థికంగా బలోపేతం అవడం వల్ల తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, చదువుతోనే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని ఆమె అన్నారు. తమకు కేటాయించిన యూనిట్లను తామే నిర్వహించుకోవాలని ప్రభుత్వ కల్పించిన గొప్ప అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని, ఇతరు లీజుకు ఇవ్వడం వంటి చర్యలు చేయరాదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎం.పి.డి.ఓ శ్రీనివాసరావు, ఎం.పి.ఓ రవీందర్, అధికారులు తదితరులుతదితరులు ఉన్నారు.

# నూతన విద్యావిధానంతో మహిళకు విద్య దూరం

ముందుగా దుర్గాదేవి చిత్రపటానికి ఐషీ ఘోష్, ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్. పుణ్యవతి, రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి పూలమాల వేశారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు గండ్లూరి కిషన్ రావు సతీమణి నర్సుబాయమ్మను సన్మానించిన అనంతరం ఐషీ ఘోష్ మాట్లాడారు. భారతదేశంలో విద్యాభివృద్ధికి అనేక వనరులున్నాయన్నారు. ఆ వనరులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దురదృష్టవశాత్తు రాజ్యాంగం, దాని విలువ లు ధ్వంసం అవుతున్నాయని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో రాజ్యాంగ హక్కులు హరించి వేస్తున్నారని చెప్పారు. రిజర్వేషన్స్, భావప్రకటన స్వేచ్ఛను హరించే చర్యలు విద్యా సంస్థల్లోకి వస్తున్నా యన్నారు. బీజేపీ విద్యారంగాన్ని పూర్తిగా మతత తీవ్రకరణ చేస్తుందన్నారు. తదనుగుణంగా సిలబస్ లో మార్పులు, పాఠ్యాంశాల తొలగింపు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో దేశాన్ని అభివృద్ధి చేస్తామంటూ ప్రభుత్వ రంగ సంస్థలను అముతున్నారని చెప్పారు. భారతదేశ భవిష్యత్తు కు స్థంభాలైన విద్యార్థులే దీనిపై పోరాడాలన్నారు. కొండపల్లి దుర్గాదేవి, మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో విద్యారంగ పరిరక్షణకు ముందు కెళ్లాలని చెప్పారు. నూతన విద్యావిధానం పేరుతో బిజెపి తెస్తున్న విద్యలో మార్పులు వల్లన మహిళలు విద్యకు దూరం అవుతారని ఐషి ఘోష్ చెప్పారు. ఉన్నత విద్యను పేద విద్యార్థుల నుండి దూరం చేసేందుకు ఫారిన్ యూనివర్శిటీలను ఆహ్వానిస్తుందని ఆ విద్యాలయా లకు మన దేశ చరిత్ర, అర్ధ శాస్త్రం,రాజకీయ శాస్త్రం తెలుస్తుందా? అని ప్రశ్నించారు.? ఎందుకు పాత విద్యావిధానాన్ని మార్చుతున్నారో కూడా చెప్పలేదని తెలిపారు. బ్రిటిష్ కాలం నాటి విధానాలు తెచ్చి అమలు చేస్తున్నారని వాపోయారు. మహిళలు ముందు లాగా వంట గదికే పరిమితము కావాలని, చదువులు ఆపాలని నూతన విద్యావిధానం పేరుతో సనాతన ధర్మాని మళ్ళీ విద్యావిధానం లోకి తెస్తున్నా రని అన్నారు. ఈ దేశ జాతీయోద్యమ నాయకుల చరిత్ర సిలబస్ నుండి తొలగించడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. సెంట్రల్ యూనివర్శిటీలకు ఫండ్స్ ఇవ్వక పోవడం, ఫెలోషిప్స్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడం, బడ్జెట్లో నిధులు పెంచకుండా ఉండటం లాంటివి చేస్తున్నారన్నారు. నూతన విద్యావిధానం పేరుతో ప్రైవేట్ వ్యక్తులను విద్యలోకీ అనుమతించడం, రిజర్వేషన్లు అమలు చేయకుండా ఉండటం లాంటివి చేస్తున్నారని తెలిపారు. ఐద్వా జాతీయ కోశాధికారి పుణ్యవతి మాట్లాడుతూ మూఢచారాలు, మహిళా చైతన్య కోసం కొండపల్లి దుర్గాదేవి ఉద్యమించార న్నారు. కులాంతర వివాహాల ను ప్రోత్సహించారని చెప్పారు. ఐద్వా జిల్లా కార్య దర్శి మాచర్ల భారతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సదస్సులో సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, రాష్ట్ర నాయకులు బత్తుల హైమావతి, బుగ్గవీటి సరళ, అఫ్రోజ్ సమీనా, జిల్లా నాయకురాలు మెరుగు రమణ దుర్గాదేవి కుమారుడు పావన్, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# బీజేపీ క్యాన్సర్ కన్నా ప్రమాదం

**ప్రశ్నించే వారు జైళ్లలో... దోపిడీదారులు బిజెపిలో**

**కాంగ్రెస్ వైఫల్యం వల్లనే బిజెపి ఎదుగుదల**

**దేశ రక్షణ బాధ్యత కమ్యూనిస్టులదే**

**ప్రజాపోరు యాత్రలో మంత్రి అజయ్, కూనంనేని, పోతినేని**







ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ప్రశ్నించే వారు జైళ్లలో మగ్గుతున్నారని చట్టం ముసుగులో హింసాత్మక చర్యలకు గురవుతున్నారని కానీ దోపిడీదారులు మాత్రం జైళ్లలో మగ్గుతున్నారని సీపీఐ, బిఆర్ఎస్ , సిపిఎం నాయకులు ఆరోపించారు. వామపక్ష ప్రగతిశీల శక్తులు ముఖ్యంగా బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం సమైక్యంగా పోరాడి ఉమ్మడి జిల్లాలో విజయ దుందుభి మ్రోగించాలని పిలుపునిచ్చారు.సిపిఐ చేపట్టిన ప్రజాపోరు యాత్రలో భాగంగా గురువారం ఖమ్మం నగరంలోని ముస్తఫానగర్ లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఎస్కె జానిమియా అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ బిజెపిని అడ్డుకోవడమే బిఆర్ఎస్ ఎజెండా అన్నారు. దేశంలో రాష్ట్రంలో బిజెపికి అధికారం దక్కకూడదనే లక్ష్యంతోనే బిఆర్ఎస్ పనిచేస్తుందన్నారు. స్వార్థం లేని కమ్యూనిస్టులు ప్రజా సమస్యలపై పోరాడుతున్నారని ఇప్పుడు దేశ రక్షణ ప్రధాన సమస్యగా మారడంతో దేశాన్ని రక్షించేందుకు సిపిఐ ప్రజాపోరు యాత్ర చేపట్టిందని యాత్రకు బిఆర్ఎస్ పూర్తి సంఘీభావాన్ని ప్రకటిస్తుందన్నారు. శత్రువు బలవంతుడైనప్పుడు ఐక్యంగా పోరాడాలని బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎంలు ఆ దిశగా పనిచేస్తున్నాయన్నారు. సామూహిక అత్యాచారానికి పాల్పడిన వ్యక్తులను న్యాయస్థానాలు విడుదల చేయడం సుప్రీం కోర్టు గుజరాత్ ప్రభుత్వాన్ని మందలించడాన్ని చూస్తుంటే న్యాయస్థానాలు సైతం ప్రభావితం అవుతున్నాయన్న భావన కలుగుతుందన్నారు. గోద్రా ఘటనలో దోషులుగా ఉన్న వారు ఇప్పుడు నీతి వ్యాఖ్యలు చెబుతున్నారని పువ్వాడ అజయ్ ఆరోపించారు. సిపిఐకి జాతీయ హోదా తొలగింపు వెనక బిజెపి కుట్ర దాగి ఉందని ఆయన ఆరోపించారు. సిబిఐ, ఈడీలు ప్రభుత్వ తొత్తుగా మారాయని దురదృష్టవశాత్తు ఎలక్షన్ కమిషన్ కూడా అదే బాటలో ఉండడం ప్రజాస్వామ్యానికి ప్రమాదమన్నారు. మోడీ అధికారంలోకి రాగానే ధనా ధన్ రూ. 15 లక్షలు వేస్తానని, ధనా ధన్ ఖాతాలు తెరవండి అని చెప్పే ఐదు పైసలు కూడా వేయ్యలేదని ఆయన తెలిపారు. యేటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వకపోగా ప్రభుత్వ పరంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న సంస్థలను తెగనమ్ముతున్నారని అజయ్ తెలిపారు. అంబానీ లాంటి వ్యక్తుల కారణంగా ఎల్ ఐసీ, బీఎస్ ఎన్ ఎల్ లాంటి సంస్థలు నష్టపోయాయన్నారు. ఖమ్మంజిల్లాలో మూడు పార్టీలు ఐక్యంగా పని చేసి అద్భుత విజయాలను సాధించనున్నాయని అజయ్ కుమార్ తెలిపారు.

**కాషాయం కప్పుకుంటే పవిత్రులా కూనంనేని**

విపక్షాలలో ఉంటే దోషులు, కాషాయం కప్పుకుంటే పవిత్రులా అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. ఆర్థికంగా అడ్డదారిన ఎదిగిన వారికి బిజెపి కండువాలు కప్పుతుందన్నారు. దోపిడీదారులంతా బిజెపిలో చేరుతున్నారని ఆయన తెలిపారు. దేశానికి బిజెపి క్యాన్సర్ కంటే ప్రమాదమని అందుకే బిజెపి ప్రమాదాన్ని గుర్తించి గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యపరుస్తూ సిపిఐ ముందుకు సాగుతుందన్నారు. కమ్యూనిస్టులను విమర్శించే వ్యక్తులు కమ్యూనిస్టుల త్యాగాల గురించి తెలుసుకుంటే మంచిదన్నారు. ఇప్పటి కమ్యూనిస్టులు, అప్పటి కమ్యూనిస్టులకు వారసులేనని ఆ పోరాట పంథానే కొనసాగిస్తున్నారని ఎవరో ఒకరి రాజకీయ అభిప్రాయాలకు అనుగుణంగా కమ్యూనిస్టులు నడుచుకోరని ఈ విషయం తెలుసుకుంటే మంచిదన్నారు. నిన్న, మొన్న తెలియనోళ్ళు ఊసరవెల్లిని మించి రంగులు మార్చేవాళ్లు కమ్యూనిస్టులను విమర్శిస్తుంటారని దమ్ముం టే రూపాయి ఖర్చు పెట్టకుండా ఎలక్షన్లో గెలవాలని సాంబశివరావు సవాల్ విసిరారు. కమ్యూనిస్టుల ఐక్య పోరాటం ముమ్ము ందు కూడా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

**దేశ రక్షణ బాధ్యత కమ్యూనిస్టులదే : పోతినేని**

దేశ రక్షణ బాధ్యత కమ్యూనిస్టులదేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తెలిపారు. దేశం విచ్ఛిన్నకర పరిస్థితుల్లో ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో బిజెపిని నిలువరించి దేశాన్ని రక్షించేందుకు కమ్యూనిస్టులు నడుం బిగించారని ఆయన తెలిపారు. బిజెపికి ఒక్కసారి అధికారమిస్తే తెలంగాణలో ఏమి జరుగుతుందో బండి సంజయ్ తెలిపారని రూ. 500 కోట్లతో నిర్మించిన సచివాలయాన్ని కూల్చేయడం, మసీదులను కూల్చేయడమేనని ఆయన తెలిపారని విశ్వాసాల పునాదుల పైన మసీదులు నిర్మించబడ్డాయన్న వాస్తవాన్ని బిజెపి జీర్ణించుకోలేకపోతుందన్నారు. మసీదు కూల్చి శివలింగాలు ఉంటే ఉంచుకుని శవాలు ఉంటే ఇచ్చేస్తారని చెబుతున్న బిజెపిని అడ్డుకోవడమే మా ఎజెండా అని పోతినేని స్పష్టం చేశారు. మనదైన పోరాట మార్గంలో ముందుకు సాగుతామని, కమ్యూనిస్టులు ఐక్యంగానే పోరాడతారని ఎన్ కౌంటర్లు, బుల్ డోజర్ల ప్రభుత్వానికి తగు సమాధానం చెబుతామని ఆయన తెలిపారు. ఈసభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, కె. గోవిందరావు, ఏపూరి లతాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, కార్పొరేటర్ వెంకటనారాయణ, నాయకులు ఏనుగు గాంధీ, సాంబశివారెడ్డి, లక్ష్మీనారాయణ, ఎండి జాకీర్, వీరన్న, సిపిఎం నాయకులు జబ్బార్, మీరా తదితరులు పాల్గొన్నారు.

---

## ప్లూటూ జింక ముందు ఊదండీ....

## పొంగులేటి ముందు కాదు...!

**- ఆయన పొలిటికల్ సింహం... సింగిల్ గానే వస్తున్నాడు...!!**

**- దమ్ము, ధైర్యం ఉంటే రాబోయే ఎన్నికల్లో ఢీకొనండి**

**- తాతా మధు, పల్లా రాజేశ్వరరెడ్డి సహా పలువురు బీఆర్ఎస్ నేతలకు మద్దినేని స్వర్ణకుమారి స్వీట్ వార్నింగ్**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



ప్లూటూ జింక ముందు ఊదండీ ... పొలిటికల్ సింహం పొంగులేటి ముందు కాదు...! దమ్ము ధైర్యం ఉంటే రాబోయే ఎన్నికల్లో దమ్ము, ధైర్యం ఉంటే పొంగులేటిని ఢీకొనండని ఎమ్మెల్సీ లు తాతా మధు, పల్లా రాజేశ్వరరెడ్డి సహా పలువురు బీఆర్ఎస్ నేతలకు మద్దినేని బేబి స్వర్ణకుమారి స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. గత మూడు నాలుగు రోజులుగా వారు వ్యవహరిస్తున్న తీరు... పొంగులేటి పై చేస్తున్న వ్యాఖ్యలను తిప్పికొట్టేందుకు ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్టీలోకి డబ్బు కోసం, కాంట్రాక్ట్ ల కోసం వచ్చారని అనడం చాలా హాస్యాస్పదంగా ఉందని దుయ్యబట్టారు. రూ.2900 కోట్ల కాంట్రాక్ట్ లు అందరికీ ఎలా కేటాయించారో తమ నాయకుడికి అలానే కేటాయించారని, అందులో తమ నాయకుడికి ప్రత్యేకంగా కేటాయించిందేమి లేదన్నారు. ఆ కాంట్రాక్ట్ లలో ఆరుశాతం కమిషన్ ఇచ్చామని, అవసరం వచ్చినప్పుడో... అవకాశం వచ్చినప్పుడో వాటిని బీఆర్ఎస్ నేతలకు ఎలా ఇచ్చామో తెలియజేస్తామన్నారు. హైదరాబాద్ లో వేల ఎకరాలను ఆంధ్ర వాళ్లకు విక్రయించింది మీ సీఎం కేసిఆర్ కాదా అని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా అన్ని పార్టీలకు తానే పెట్టుబడి పెడతానని మీ ముఖ్యమంత్రి అన్న మాటలు నిజం కావా అని గుర్తుచేశారు. మీది ధనరాజకీయమా కష్టపడి సంపాదించుకున్న దాంట్లో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ధనరాజకీయమా అని ప్రశ్నించారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బీఆర్ఎస్ అధినేత తడి గుడ్డ పెట్టి గొంతుకోసిన మాట వాస్తవం కాదా..? మంత్రి మల్లారెడ్డి పాలు అమ్మిన, పూలు అమ్మిన అంటే తప్పు లేదు కానీ పొంగులేటి కష్టపడి పైకి వచ్చా అని చెప్పడం మాత్రం తప్పా అని ప్రశ్నించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ విషయంలో అవినీతి జరిగింది అంటున్నారు. గత తొమ్మిదేళ్ల నుండి ఎటు పోయారన్నారు. మధిర నియోజకవర్గానికి ఇంఛార్జీ గా ఉన్న పొంగులేటి నాటి టీఆర్ఎస్ పార్టీకి 80 వేల ఓట్లు తీసుకువచ్చింది నిజం కాదా..? అని గుర్తు చేశారు. 2018 ఎన్నికల్లో కందాల ఉపేందర్ రెడ్డి గెలుపుకోసం పనిచేసిన మీరా పొంగులేటిని విమర్శించేదని ఆరోపించారు. రైతు బంధు అధ్యక్షుడుగా చెప్పుకుంటున్న పల్లా రాజేశ్వర రెడ్డి చీమలపాడు బాధితులకు ఎందుకు న్యాయం చేయాలేకపోయారన్నారు. ప్రగతి భవన్ లో పల్లా రాజేశ్వర్ రెడ్డితో కలిసి సీఎం కేసీఆర్ కాళ్ళు పట్టుకుని, మందు పోసి ఎమ్మెల్సీ పదవి తెచ్చుకున్న తాతా మధు పొంగులేటి పై ఆరోపణలు చేస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. తాతా మధును రాజకీయంగా బొందపెట్టేదాకా తాము తగ్గే ప్రసక్తే లేదని ప్రతినబూనరు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ మలీదు జగన్, సర్పంచ్ పరికపల్లి శ్రీను, నారపోగు వెంకటేశ్వర్లు, దేవరపల్లి అనంత రెడ్డి, మద్ది కిశోర్ రెడ్డి, చింతమళ్ల గురుమూర్తి, రాము, రంజిత్ పాల్గొన్నారు.

---

## ఎంపీ రవిచంద్ర నివాసాన్ని సందర్శించిన హెూంమంత్రి మహమూద్ అలీ

**మంత్రి అలీకి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించిన ఎంపీ రవిచంద్ర**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

హెూంమంత్రి మహమూద్ అలీ ఖమ్మం బురహాన్ పురం లోని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నివాసా న్ని సందర్శి ంచారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరయ్యేందుకు గురు వారం సాయంత్రం మంత్రి ఖమ్మం విచ్చేయగా రవిచంద్ర ఆహ్వానం మేరకు వారి నివాసాన్ని సందర్శిం చారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మంత్రి మహ మూద్ అలీకి పుష్పగుచ్ఛమిచ్చి ఆత్మీయ స్వాగతం పలికారు,శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజుతో కలిసి మంత్రి అలీ గీటురాయి మాస పత్రికను ఆవిష్కరించారు. పలువురు ముస్లిం ప్రముఖులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

